మీకు మేమున్నాం..కేటీఆర్ భరోసా

- ప్రజలకు అండగా ఉండేందుకే వచ్చాం
- ఒక్క ఫోన్ కొడితే ఎమ్మెల్యే వెంకటేశ్ వచ్చి వాలుతారు
- అందరు ఒక్కటిగా ఉండాలి...
- చీపుర్లు, రోకలి బండలు పట్టుకొని నిలబడాలి
- ఎంపీగా గెలిపించిన కిషన్‌రెడ్డి ఎక్కడున్నాడు
- న్యూతులసీనగర్(లంక)లో పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పినకేటీఆర్

అంబర్‌పేట, అక్టోబర్ 1: అంబర్‌పేట మండల పరిధిలోని మూసీ పరీవాహక ప్రాంతమైన న్యూతులసీరాంనగర్(లంక)లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మంగళవారం పర్యటించి వారికి భరోసా కల్పించారు. మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చారు. ఎవరు భయపడొద్దని, బుల్డోజర్లు వస్తే దాన్ని పోనియ్యకుండా అడ్డం పడుకోవాలని, బస్తీలకు అసలే రానివొద్దని సూచించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో న్యూతులసీరాంనగర్(లంక)లో మూసీ బాధితులను పరామర్శించారు. మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, కార్పొరేటర్లు దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, కిషోర్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. కేటీఆర్ ఇక్కడి జనాలకు గుండె ధైర్యాన్ని నూరిపోశారు. ఇక్కడి ప్రజలకు అండగా ఉండేందుకే తామంతా ఇక్కడకు వచ్చామని చెప్పారు.

- మీకు కూత వేటు దూరంలో మన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఉన్నారని, ఆయనకు ఒక్క ఫోన్ కొడితే చాలు వాలిపోతాడని తెలిపారు.
- ఒక్కరి ఇంటిని కూల్చడానికి వస్తే అందరు ఏకం కావాలని, వాళ్ల ఇల్లు కూలుస్తున్నారు..మాకెందుకులే అనుకుంటే మరో గంటలో మీ ఇల్లు కూడా కూలుస్తారని, అందుకే మీరంతా ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ఎప్పుడు అలెర్ట్‌గా ఉండాలని సూచించారు.
- ఏ విషయమైనా ఆ గ్రూపులో షేర్ చేసుకోవాలని, అప్పటికప్పుడు అందరు జమకావాలన్నారు.
- బుల్డోజర్లు వస్తే వాటికి అడ్డంగా పడుకొని వెనక్కు వెళ్లగొట్టాలని పిలుపునిచ్చారు.
- ఇంట్లో ఉన్న చీపుర్లు, రోకండ్లు పట్టుకొని ఒక చాకలి ఐలమ్మ, ఝాన్సీరాణిలాగా ముందుకు దూకాలన్నారు.
- ఎమ్మెల్యేగా గెలిపించిన కాలేరు వెంకటేష్ ఎప్పుడు అందుబాటులో ఇక్కడే ఉన్నాడని, ఎంపీగా ఓటు వేసి గెలిపించిన కిషన్‌రెడ్డి ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరు బదురుకున్నట్లుందని ఎద్దేవా చేశారు.
- మన ఎమ్మెల్యే ఒక అడ్వకేట్ అని మీ కేసులు ఏమైనా ఉంటే వాటి ఖర్చు రూ.5 కోట్లు కానీ, పది కోట్లు కానీ పార్టీయే ఖర్చు పెడుతుందని ధైర్యం చెప్పారు.
- మేము కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసీ సుందరీకరణ ప్రాజెక్టును తీసుకొద్దామని ప్లాన్ చేసి పేదలు రోడ్డుపై పడతారనే విషయం రావడంతో విరమించుకున్నామన్నారు.
- లక్షా యాభై కోట్లు ఎందుకు ఖర్చు అవుతుందని, మూసీకి లూటో..ఢిల్లీమే బాటో అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీటింగ్‌లో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టిపోశారు. శాపనార్థాలు పెట్టారు. మేము పట్టా భూముల్లో కట్టుకుంటే కూలుస్తాడా ? అని ప్రశ్నించారు. రెండు నెలలుగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని కేటీఆర్ దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కూడా బస్తీవాసులకు గట్టి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మహిళలు

బాధితులను ఉద్దేశించి మాట్లాడుతున్న కేటీఆర్

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ వై.అమృత తదితరులు

అంబర్‌పేట, అక్టోబర్ 1: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాల్లో భాగంగా సేవా పక్వాడాను డివిజన్‌లోని భాగ్యనగర్ బస్తీలో నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లకుంట డివిజన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా కార్పొరేటర్ అమృత ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలను బస్తీలలో విరివిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బర్కత్‌పుర వుడ్ ల్యాండ్స్ హాస్పిటల్ సీఈవో డా.ఎల్.సురేష్‌గౌడ్, వైద్య సిబ్బంది సాయికృష్ణ, సుగుణ, సర్వర్, సునీత తదితరులు పరీక్షలు చేసి మందులను అందజేశారు.

వృద్ధుల సంక్షేమానికి కృషి: మంత్రి సీతక్క

మంత్రి సీతక్కను సన్మానిస్తున్న వృద్ధులు, దివ్యాంగుల శాఖ డైరెక్టర్ శైలజ

రవీంద్రభారతి, అక్టోబర్1: వృద్ధుల సంక్షేమ బాధ్యతను ప్రభుత్వం చూస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్ ప్రభుత్వం వేడుకలను నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క.. వయోవృద్ధుల ఫిర్యాదు నమోదు కోసం రూపొందించిన యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఇక నుంచి ఆర్డీఓ, కలెక్టరేట్ కార్యాలయాలకు వెళ్లకుండానే మీ సేవ కేంద్రాల్లోనే వయోవృద్ధుల కోసం ఆన్‌లైన్ ఫిర్యాదు విధానాన్ని ప్రవేశపెట్టిన మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. సొంత కూతుళ్లుగా వయోవృద్ధులను చూసుకుంటామని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా.. మీ సేవ కేంద్రాల ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చునని కోరారు. ఉచిత టోల్ ఫ్రీ నం.1467 సేవలను మరింత పటిష్టం చేస్తామన్నారు. పిల్లలు సరిగా చూసుకోకపోతే.. ఇచ్చిన ఆస్తిని తిరిగి పొందే హక్కు వృద్ధులకు ఉన్నదన్నారు. వృద్ధులకు బస్సుల్లో ప్రయాణ రాయితీలు కల్పించే అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ డైరెక్టర్ శైలజ, భారీ సంఖ్యలో వయోవృద్ధులు పాల్గొన్నారు.

పోస్టరు ఆవిష్కరణ : నిజాం కళాశాల మూడో గ్రాడ్యుయేషన్ డేను నవంబర్ 8న ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం కళాశాలలో ఆయన ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం రాములు,అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ కె శ్రీనివాస్,డాక్టర్ శశికాంత్,డాక్టర్ హిమబిందు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి,కళాశాల ఎగ్జామ్స్ కంట్రోలర్ డాక్టర్ చాంద్‌పాషా,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రేణుక,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ మెలిసాలతో కలిసి 3వ గ్రాడ్యుయేషన్ డే పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ గ్రాడ్యుయేషన్ డేలో 23 బంగారు పతకాలను మెరిట్ విద్యార్థులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్,అక్టోబర్

బలహీనతలను దూరం చేసుకోవాలి

కాచిగూడ,అక్టోబర్ 1: నీతి, నిజాయితీలతో కూడిన విద్యను ప్రతి విద్యార్థి అంది పుచ్చుకోవాలని టాలెంట్ అక్విసేషన్ హెచ్‌ఆర్ జీకే చైతన్యకుమార్ అన్నారు. అవంతి డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో సయోసర-2024 అనే పేరుతో వేడుకలను మంగళవారం ఎంసీఏ విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలతో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జీకే చైతన్యకుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివిన ప్పుడే ఏ రంగంలోనైనా రాణిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు బలహీనతను దూరం చేసి, మెదడును పదును చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుంటూ, కొత్త ఆలోచనలతో దేశ అభివృద్ధికి తోడ్పాలన్నారు.ఈ కార్యక్రమంలో అవంతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.అప్పారావు, హెచ్‌ఓడీ నవీన్‌చంద్ర, కళాశాల కార్యదర్శి సాయిరాం,విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు

ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతిని అందజేస్తున్న నారాయణ విద్యాసంస్థల అధినేత్రి రమానారాయణ

అంబర్‌పేట: నారాయణ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత తీసుకొచ్చిన ఉపాధ్యాయులను నారాయణ విద్యాసంస్థల అధినేత్రి రమా నారాయణ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ప్రమాణాల్లో ఈ ఏడాది మరింత ముందుండాలన్నారు. అనంతరం డీజీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎంలు బాలపరమేశ్వర్, ముంతాజ్, శివరంజని, కో-ఆర్డినేటర్ ఆజాద్, ప్రిన్సిపాల్ సవిత, అకాడమిక్ డీన్ ప్రసన్న, టెస్ట్ ఇన్‌చార్జి నాగేష్‌నాని, ఏఓ మల్లికార్జున్‌రెడ్డిలను ప్రశంసించి ప్రోత్సాహక బహుమతిగా రూ.25వేల చెక్కును వారికి అందజేశారు. ఉత్తమ ఫలితాలను సాధించిన ఉపాధ్యాయులను రమానారాయణ అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కాచిగూడ: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని చెప్పల్‌బజార్, మణియార్‌పట్టి, కుద్బిగూడ, మోతిమార్కెట్ తదితర బస్తీలలో మంగళవారం పాదయాత్ర నిర్వహించి లోప్రెషర్ వాటర్ సమస్యలను తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోప్రెషర్ వాటర్ సమస్యను తీర్చేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, కనీస సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

గోల్కొండ ఏరియా ఆస్పత్రికి కాయకల్ప అవార్డు

కాయకల్ప అవార్డు వచ్చిన సందర్భంగా ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడుతున్న గోల్కొండ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు

మెహిదీపట్నం, అక్టోబర్ 1 : ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడంతో పాటు ఆస్పత్రిలో ఆరోగ్య కర వాతావరణాన్ని కొనసాగిస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వం అందచేసే కాయకల్ప అవార్డును ఈ సంవత్సరం కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ ఏరియా ఆస్పత్రికి దక్కింది. ఈ మేరకు మంగళవారం ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బందితో అవార్డు వచ్చిన సందర్భంగా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదును కేంద్ర ప్రభుత్వం తరపును ఆస్పత్రికి అందజేస్తారు. ఈ నిధులను ఆస్పత్రి అభివృద్ధికి కేటాయించడం జరుగుతుందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు.

ట్రాఫిక్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

అక్రమ పార్కింగ్‌ను తొలగిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, సీఐ శ్రీనివాస్, ఏఎస్సై, తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 1: రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ హెచ్చరించారు. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుద్బిగూడలో ఆక్రమ పార్కింగ్‌తో స్థానికులు,వాహనదారులు, బాటసారులు, ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు రావడంతో మంగళవారం ట్రాఫిక్ ఏసీపీ, కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఏఎస్సై అనిల్‌గౌడ్ పర్యటించి రోడ్డుకు ఇరువైపులా పార్క్ చేసిన వాహనాలను తొలగించారు. అనంతరం ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ చట్టాన్ని అతిక్రమించినా.. ట్రాఫిక్ ఆంక్షలను ఉల్లంఘించినా చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాటసారులు, వాహనాదారుల సౌకర్యార్థం కోసం రోడ్లపై వ్యాపారాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే 87126 60646కు సమాచారం అందించాలని సీఐ సూచించారు.

మంత్రివర్గ ఉప సంఘాన్ని రద్దు చేయాలి

గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 1: ఎస్సీ కులగణన చేసిన అనంతరమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు జే చెన్నయ్య, బేర బాలకిషన్(బాలన్న)లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలిసి వారు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేయడానికి వేసిన మంత్రివర్గ ఉప సంఘాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో పోరాట సమితి వర్కింగ్ చైర్మన్‌లు బూర్గుల వెంకటేశ్వర్లు,జంగా శ్రీనివాస్,రాజు వస్తాద్,నల్లల కనక రాజు తదితరులు పాల్గొనారు.

బోరుకు మరమ్మతులు

బస్తీలో అంత్యక్రియలకు నీరు లేక కలుగుతున్న ఇబ్బందులను గ్రహించిన ఓ యువ నేత అధికారులతో చర్చించి బోరుకు మరమ్మతులు చేయించాడు. నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ మెహిదీపట్నం వీబీజీ గార్డెన్ వద్ద పాడై బోరుకు కాంగ్రెస్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యార మురళీ కుమార్ మరమ్మతులు చేపించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. – మెహిదీపట్నం అక్టోబర్ 1

ఎస్సీ హాస్టల్ సందర్శన

నింబోలిఅడ్డా ఎస్సీ హాస్టల్‌ను తనిఖీలు చేస్తున్న అధికారులు

కాచిగూడ,అక్టోబర్ 1: ఐదేండ్లుగా మూతపడ్డ నింబోలిఅడ్డా ఎస్సీ హాస్టల్‌ను మంగళవారం సంబంధిత అధికారులు సందర్శించి బిల్డింగ్ నమూన, సేఫ్టీని తనిఖీలు చేసి, హాస్టల్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కోసం మూతపడ్డ ఎస్సీ హాస్టల్‌ను రీ ఓపెన్ చేయాలని గతంలో హాస్టల్ ముందు పూర్వ విద్యార్థులు, పలు సంఘాల విద్యార్థులు ధర్నాలు,నిరసన చేశారు. త్వరితగతిన ఎస్సీ హాస్టల్‌ను తెరువాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జంగాల అనిల్‌కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఉస్మానియా దవాఖానలో సూపరింటెండెంట్ డాక్టర్ రాఫేష్ సహాయ్‌తో కలిసి వివరాలు తెలుసుకుంటున్న టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్,డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి తదితరులు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 1 ప్రభుత్వ దవాఖానల్లో : పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం ఉస్మానియా దవాఖానలో ఆయన డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి,టీవీవీపీ ఈఈ టి శ్రీనివాస్‌లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాఫేష్ సహాయ్,ఆర్ఎంవో-1 డాక్టర్ జయక్రిష్ణ,ఇతర ఆర్ఎంవోలతో కలిసి దవాఖానలోని ఔట్ పేషెంట్ బ్లాక్,ఇన్‌పేషెంట్ బ్లాక్,ఫార్మసీ,ల్యాబ్,బ్లడ్ బ్యాంక్‌లను పర్యవేక్షించారు.వార్డులలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తదనంతరం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది డెంగూ కేసులు తక్కువగా నమోదయ్యాయన్నారు. ఈ యేడాది ముందస్తు జాగ్రత్త చర్యలతో సీజనల్ వ్యాధులు ప్రజలకు ప్రబలకుండా తీసుకున్న చర్యలతో సెప్టెంబర్ నెలలోనే తగ్గుముఖం పడేటట్లు చేయడంలో వైద్య శాఖ విజయవంతమైందన్నారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం నిత్యం ఫాగింగ్ చేపట్టడం దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన ఆర్ఎంవోలు డాక్టర్ ఎండీ రఫీ,డాక్టర్ సిద్ధిఖీ,డాక్టర్ కవిత,డాక్టర్ జాఫర్ హుస్సేన్,డాక్టర్ విజయ భాస్కర్‌తో పాటు పలు విభాగాల హెచ్‌వోడీలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నానల్‌నగర్‌లో గల ఆలీవ్ హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు రాధాకృష్ణన్ తన బృందంతో కలిసి 26 ఏండ్ల ఓ వ్యక్తికి సంక్లిష్ట కాలేయ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసి రోగికి మెరుగైన ఆరోగ్యాన్ని ప్రసాదించి వైద్యవృత్తి ప్రతిష్టను పెంచారు. – మెహిదీపట్నం

అజంతా రైల్లో దొంగతనం

కాచిగూడ: అజంతా రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, నగదు,సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తు లు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం అజ్జల్‌గంజ్‌కు చెందిన రావుల పద్మ (55)అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య ధర్మాబాద్‌లో బ్యాగు చూసుకునేసరికి అందులో ఉన్న 20 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.6 వేలు,సెల్‌ఫోన్‌ను దొంగిలించారు.మంగళవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాందేడ్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

వృద్ధుల అవసరాలను గుర్తించాలి

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి నవీన్‌రావు,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం కోదండరామ్‌ను సన్మానిస్తున్న డెవలప్‌మెంట్ ఆఫ్ వెల్ఫేర్ ఆఫ్ ది బ్లైండ్ అధ్యక్షుడు జి అజిత్‌కుమార్ తదితరులు

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 1: వృద్ధుల అవసరాలను గుర్తించి వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు.ఈ మేరకు మంగళవారం కోఠిలోని ఐఎంఏ హాల్‌లో డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి వర్గానికి తమదైన హక్కులు ఉంటాయని,ఆ హక్కులను గౌరవించడం మన అందరి బాధ్యత అని అన్నారు.మన రాజ్యాంగం,చట్టాలు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు.రిటైర్డ్ తెలంగాణ హైకోర్టు జస్టిస్ పానుగోటి నవీన్‌రావు మాట్లాడుతూ అంధులు,వృద్ధుల అభ్యున్నతి కోసం చొక్కారావు చేస్తున్న కార్యక్రమాల పట్ల ఆయన అభినందనలు తెలిపారు. తనవంతు సహాయంగా రూ. 50 వేలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్వేత,సుధాకర్‌రావు,అనిత,సాయన్న,ప్రభాకర్,రామకృష్ణారెడ్డి,విజయ్‌కుమార్,అజిత్‌కుమార్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

రోజ్ బడ్స్ స్కూల్‌లో..
బాగ్‌అంబర్‌పేట డివిజన్

మల్లికార్జుననగర్‌లోని రోజ్ బడ్స్ హైస్కూల్‌లో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్‌లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులు తీరొక్క పూలను తెచ్చి పేర్చి స్వయంగా బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్ కె.శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.
– అంబర్‌పేట, అక్టోబర్ 1

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో.. బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మంగళవారం నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ బతుకమ్మలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనం తరం మహిళా అధ్యాపకులు,విద్యార్థినులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఉత్సాహంగా ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత,అధ్యాపకులు వెంకటరమణ,నరేష్,ఏఆర్ బాల క్రిష్ణతో పాటు బోధన,బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్,అక్టోబర్ 1

తెలంగాణ ఉద్యోగుల కల నేరివేరిన వేళ

సుల్తాన్‌బజార్,అక్టోబర్ 1: రాష్ట్ర విభజన సమయంలో కమలనాథన్ కమిటీ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన తెలంగాణ ఉద్యోగులు స్వరాష్ట్రానికి రావడం పట్ల టీఎన్జీవో కేంద్ర సంఘం మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీలు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు మంగళవారం ఆంధ్రాలో పనిచేస్తున్న స్వరాష్ట్రానికి చెందిన ఉద్యోగుల ఆధ్వర్యంలోని గన్‌పార్కులో కృతజ్ఞతా సమా వేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడు తూ ఆంధ్రాలో పనిచేస్తున్న స్వరాష్ట్రానికి రావాలనే దశాబ్ద కల నేరివేరిందని అన్నారు.రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రి మండలి, రాష్ట్ర సీఎస్ శాంతికుమారి ప్రత్యేక శ్రద్ధ వహించి స్వరాష్ట్రానికి తీసుకురావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు శ్రీనివాస్ గౌడ్,కొండల్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్ విక్రమ్‌కుమార్,నగర శాఖ కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి,అమరేందర్,వరలక్ష్మి,ఏ రాజు,అవినాష్,ప్రభాకర్‌రెడ్డి,దాస్ తదితరులు పాల్గొన్నారు.

గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పుట్‌పాత్‌పై వ్యక్తి మృతి

కాచిగూడ,అక్టోబర్ 1: అనారోగ్యంతో పుట్‌పాత్‌పై ఓ వ్యక్తి మృతి చె